తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

గజ,వ్యాఘ్ర వాహనాలపై కపిలేశ్వరుడు

తిరుపతి,మార్చి 6ప్రభాతవార్త: కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి సోమస్కంధమూర్తి గజవాహనంపై శైవభక్తులకు దర్శన మిచ్చాడు. ఉదయం వ్యాఘ్ర వాహనాన్ని అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో భక్తులను కటాక్షించాడు. ఈ రెండు వాహనాలు కూడా స్వామివారికి అత్యంత విశిష్టమైనవి. ఓంనమ:శ్శివాయ నామ స్మరణతో ఆలయం మారోమోగింది. వాహనాల ముందు భక్తజన బృందాల కోలాటలు, చెక్కభజనలు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వాహనసేవల్లో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఎఈఓ సుబ్బరాజు, ఆలయ సూపరింటెండెంట్ భూపతి, ఆలయ అర్చకులు ,ఆలయ ఇన్స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

వేసవిలో భక్తులకు మరిన్ని సదుపాయాలు

రద్దీ ప్రాంతాల్లో చలువపెయింట్

-ఓఆర్ఎస్ ప్యాకెట్లు నిల్వ ఉంచాలి -టిటిడి ఈఓ



తిరుమల,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి: రానున్న వేసవిసెలవులు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమలలో పలు సౌకర్యాలు మెరుగుపరచాలని, సదుపాయాలు కల్పించాలని టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు.మొదటిఘాట్రోడ్లులో అక్కగార్లగుడి, తిరుమలలో శ్రీవారిసేవాసదన్, భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువపెయింట్ వేయాలన్నారు. వేసవిలో నీటి సరఫరాచేయడంతోబాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా నిల్వఉంచుకోవాలన్నారు. యాత్రికులకు అసౌకర్యం కలకుండా ఏర్పాట్లుచేయాలన్నారు. లడ్డూల బఫర్స్టాక్ ఉంచాలన్నారు. 25న తుంబురుతీర్థముక్కోటి ఏర్పాట్లును ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు.

వారం రోజుల్లో కైముల పరిష్కారం

ఎన్నికల్లో పక్కాగా కోడ్ అమలు

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్

చిత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త: ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించి అందిన కైములను ఒక వారం రోజుల్లోపు పరిష్కరించడానికి చర్యలు తీసుకొంటామని కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. జిల్లా సచివాలయంలో బుధవారం కలెక్టర్ సగిలి షన్మోహన్ జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ బి.పుల్లయ్య, ఆర్డీఓ చిన్నయ్యలతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాస్కర్(బిఎస్పి), లోకేష్(కాంగ్రెస్), అట్లూరి శ్రీనివా సులు(బిజెపి), సురేంద్రకుమార్(తెలుగుదేశం), ఉదయ్కుమార్(వైకాపా), బిసీ కార్పొరేషన్ ఇడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం

సదుం, మార్చి6ప్రభాతవార్త

సదుం పట్టణంలోని రేగల్లు రోడ్డులో వెలసిన శ్రీ వళ్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి వారి ఆలయంలో బుధవారం సాయంత్రం భక్తిశ్రద్ధ లతో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. తొలుత ఆలయంలోని మరకత లింగేశ్వరస్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు వివిధ రకాల సుగంధద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశాక ఉత్సవ విగ్రహాలను తీసుకుని కల్యామండపంలో ఉంచారు. అక్కడ విశేషంగా అలంకరించిన తర్వాత శివపార్వతుల కల్యాణోత్సవాన్ని అర్చకులు నిర్వహించారు.

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పోతుగుంట విజయ్‌బాబు

పుత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పోతుగుంట విజయ్‌బాబు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నగరి నియోజకవర్గం పుత్తూరు పట్టణానికి చెందిన విజయ్‌బాబు 2005లో తెలుగు యువత చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. గత ఎన్నికలకు ముందు చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధిగా వున్నారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయి పదవి లభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో టిడిపి గెలుపునకు పార్టీ క్యాడర్‌తో కలిసి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. తనకు పదవి ఇచ్చినందుకు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, అధ్యక్షుడు అచ్చెన్నాయుడులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చిత్తూరులో 'దేశం' గెలుపుకు వ్యూహం

- మాజీ ఎమ్మెల్యే సికె బాబు మద్దతుతో దేశం నేతల్లో పెరిగిన ఆత్మవిశ్వాసం

- వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి జనసేన తీర్థం పుచ్చుకోనుండటంతో 'దేశం'కు మరింత బలం

చిత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త: చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకుల్లో రోజురోజుకు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. చిత్తూరు అసెంబ్లీ స్థానం నుండి ఈ సారి జరిగే ఎన్నికల్లో ఎలాగైనా తెలుగుదేశం పార్టీ విజయం సాధించేలా ఆ పార్టీ నాయకులు పక్కా వ్యూహంతో అడుగులు వేస్తున్నారు. చిత్తూరు అసెంబ్లీ స్థానం నుండి తెలుగుదేశం పార్టీ అధిష్టానం సంప్రదాయంకు విరుద్దంగా ఈ ఎన్నికల్లో కమ్మ సామాజిక వర్గానికి చెందిన గురజాల జగన్మోహన్‌నాయుడును ఖరారు చేసింది. పార్టీ అధిష్టానం తనను అభ్యర్థిగా ఖరారు చేసిన వెంటనే గురజాల జగన్మోహన్‌నాయుడు చిత్తూరు నుండి విజయం సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాలను పక్కాగా రచించి అమలు చేయడం ప్రారంభించారు. చిత్తూరు నుండి పాతికేళ్ళుగా ఎమ్మెల్యేగా వుండి ప్రస్తుతం పదేళ్ళపాటు రాజకీయాలకు దూరంగా వున్న మాజీ ఎమ్మెల్యే సికె బాబు ఇప్పుడు మళ్ళీ క్రీయాశీలం అయ్యారు. మాజీ ఎమ్మెల్యే సికె బాబు తన అనుచరులు, మద్దతుదారులతో సమావేశం నిర్వహించి జరుగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడుకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. చిత్తూరు అసెంబ్లీ స్థానంతో పాటు పూతలపట్టు, గంగాధరనెల్లూరు, పలమనేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాజీ ఎమ్మెల్యే సికె బాబుకు అనుచరగణం వుంది. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే సికె బాబు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవడంతో చిత్తూరు అసెంబ్లీ స్థానంతో పాటు పూతపలట్టు, గంగాధరనెల్లూరు, పలమనేరు అసెంబ్లీ స్థానాల్లో సైతం తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు అదనపు బలం చేకూరనుంది. ఇక ప్రస్తుతం చిత్తూరు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనకు మరోసారి వైకాపా అభ్యర్థిత్వం కేటాయించకపోవడంతో హైదరాబాద్‌లోని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను కలిశారు. త్వరలో తాను జనసేన పార్టీలో చేరనున్నట్లు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రకటించడంతో వైకాపా అధిష్టానం ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేసింది. చిత్తూరు అసెంబ్లీ స్థానంలో బలిజ సామాజిక వర్గానికి చెందిన వారు అత్యధికంగా వుండటంతో అదే సమాజిక వర్గానికి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేన పార్టీలో చేరడం, జనసేన-తెలుగుదేశం మిత్రపక్షాలుగా ఈ ఎన్నికల్లో పోటీ చేయనుండటంతో చిత్తూరులో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తున్న గురజాల జగన్మోహన్‌నాయుడుకు బలిజ సామాకి వర్గానికి చెందిన వారి మద్దతు సైతం లభించనుంది. చిత్తూరులో ఇప్పటికే కమ్మ సామాజజిక వర్గంతో పాటు రెడ్డి, బలిజ సామాజిక వర్గాలకు చెందిన ప్రధాన నాయకులను తన విజయం కోసం కృషి చేసేలా ఒప్పించడంతో మరో వారం రోజుల్లో చిత్తూరు అసెంబ్లీ స్థానం పరిధిలో ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారిని ఒప్పించి వారు సైతం చిత్తూరులో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసేలా ఒప్పించి ఈ సారి ఎన్నికల్లో చిత్తూరు స్థానంను తెలుగుదేశం ఖాతాలో జమ చేసి పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు బహుమతి ఇవ్వడానికి ఇక్కడి తెలుగుదేశం సర్వశక్తులు ఒడ్డి ఎన్నికల్లో గెలవడానికి కృషి చేస్తున్నారు.

సూర్యప్రభ వాహనంపై కళ్యాణ వెంకన్న

వైభవంగా కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు



చంద్రగిరి, మార్చి 6 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో బుధవారం ఉదయం సూర్యప్రభ వాహనంపై ధన్వంతరి అలంకరణలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను టిటిడి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా స్వామివారిని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల సేవ, నిత్యకైంకర్యాలను నిర్వహించారు. వాహన విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకుడు బాలాజీ రంగాచార్యులు వివరించారు. సూర్య ప్రభవాహనంపై స్వామి వారిని దర్శించుకోవడం ద్వారా ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన, సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తా యన్నారు. ఈ కార్యక్రమంలో జెఈఓ వీరబ్రహ్మం, స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాద్, సూపరింటెండెంట్స్ తేనెపల్లి వెంకటస్వామి, నర్రా మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



చంద్రప్రభ వాహనంపై ఆదినారాయణుడు

శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో బుధవారం రాత్రి స్వామివారు చంద్రప్రభ వాహనంపై ఆదినారాయణుడు అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. సాయంత్రం 7 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తిని వివిధరకాల సుగంధభరిత పుష్పాలు బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించారు. అనంతరం స్వామి వారిని చంద్రప్రభ వాహనంపై అధిష్టింపజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన ప్రధాన అర్చకుడు బాలాజీ రంగాచార్యులు వాహన విశిష్టతను వివరించారు. చంద్రప్రభ వాహనంలో శ్రీవారిని దర్శించుకోవడం ద్వారా సకలతాపహరణం, పాపహరం కలుగుతాయన్నారు.

నేడు స్వామివారి రథోత్సవం

శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో గురువారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు స్వామివారు తిరుమాడ వీధులలో రథంపై విహరించనున్నట్లు తెలిపారు.

ఆడబిడ్డగా ప్రజల సంక్షేమానికి కృషి

మంత్రి ఆర్.కె.రోజా

పుత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త : ఒక ఆడబిడ్డగా ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నానని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. బుధవారం పుత్తూరు మునిసిపాలిటీ గేట్‌పుత్తూరులో రూ. 43 లక్షలతో నిర్మించిన జగనన్న సమావేశ మందిరాన్ని ఆమె ప్రారంభించారు. అలాగే రూ. 25 లక్షలతో నిర్మించే ప్రహారీ గోడ, తుడా పార్కునకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మించిన సమావేశ మందిరాన్ని స్థానికులు కల్యాణ మండపంగా వినియో గించుకోవచ్చన్నారు. ఎటువంటి రుసుము లేకుండా శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. పిల్లలు ఆడుకునేందుకు, పెద్దలు రిలాక్స్ అయ్యేందుకు పార్క్ కూడా నిర్మిస్తున్నామని తెలిపారు. చంద్రబాబు మేనిఫెస్టో అంటే అరచేతిలో స్వర్గమని ఎద్దేవా చేశారు. ఆయనను నమ్మి ఓటేస్తే గతంలో 14 ఏళ్లు అనుభవించిన కష్టాలు మళ్లీ ఎదుర్కొవాలని తెలిపారు. కార్యక్రమంలో రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కె.సెల్వమణి, మునిసిపల్ ఛైర్మన్ ఎ.హరి, వైస్‌ఛైర్మన్లు డి.జయప్రకాశ్ (చిట్టి), డి.శంకర్ తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

తిరుపతి నుండి అయోధ్యకు రైలు

తిరుపతి,మార్చి 6ప్రభాతవార్త: అయోధ్యలో కొలువుదీరిన బాలరాముడి దర్శనానికి వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం దక్షిణమధ్య రైల్వే ఆస్తా స్పెషల్‌రైలు ప్రారంభించింది. బుధవారం మధ్యాహ్నం ఈ రైలు తిరుపతి రైల్వేస్టేషన్ నుండి బయలుదేరింది. బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, చంద్రప్ప, భాను ప్రకాష్‌రెడ్డి, మునిసుబ్రమణ్యం, పెనుబాల చంద్రశేఖర్ ప్రయాణీకులకు బిస్కెట్లు, పండ్లు, ఫలహారాలను అందజేశారు.

సమన్వయంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయండి

ఉద్యోగులతో ఉన్నతాధికారుల సమీక్ష

శ్రీకాళహస్తి,మార్చి 6 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలలో దేవస్థానం సిబ్బంది సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి,ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డి కోరారు.బుధవారం పరిపాలనా భవనంలోని సమావేశ హాలులో ఇఓ వి.యస్. నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇఓ నాగేశ్వరరావు ఏర్పాట్లను వివరిస్తూ గతం కన్నా భిన్నంగా శివరాత్రిని నిర్వహించుటకు కృషి చేస్తున్నామని వివరించారు.ఎన్నో సంస్కరణలు చేపట్టామన్నారు. వివిపిలకు నాల్గవ గేటు వద్ద లాంజ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిపిలు, ప్రోటోకాల్ వారు ఇక్కడే లాంజ్‌లో నిరీక్షించాలన్నారు.రద్దీని దృష్టిలో పెట్టుకొని వారిని దర్శనాలకు అనుమతించేటట్లు చేసామన్నారు. అంతేకాక క్యూలైన్లలో మార్పులు చేర్పులు చేసామన్నారు.గతంలో రెండు లైన్లు మాత్రమే ఉండేవని ఈ సారి మూడవ లైన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక స్వామి దర్శనానికి వచ్చిన వారు సరసరి అమ్మవారి ఆలయం వద్దకు దర్శనానికి వచ్చేట్లు ఏర్పాటు చేసామన్నారు. సమావేశంలో డెప్యూటీ ఇఓ ఏకాంబరం, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇంజనీర్లు పాల్గొన్నారు.

టిడిపిలోనే బీసీల అభివృద్ధి : అమరనాథరెడ్డి

పలమనేరు,మార్చి 6,ప్రభాతవార్త: టిడిపి ప్రభుత్వంలోనే బీసీల అభివృద్ధి సాధ్యమని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల కోసం ప్రత్యేక చట్టాలను తీసుకువస్తామని మాజీ మంత్రి అమరనాథరెడ్డి తెలిపారు.స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో 300మందికి పైగా బీసీలు క్రూరంగా హత్యలకు బలికావడం జరిగిందన్నారు.బీసీలపై దాడులు నుండి రక్షణ కోసం ప్రత్యేకరక్షణ చట్టాలను టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు చేపడుతున్నాం

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ షా

తిరుపతి కార్పొరేషన్, మార్చి 6, ప్రభాతవార్త జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలను మరొకసారి ఈఆర్ఓలు వారి పరిధిలో సరి చూసుకోవాలని, రానున్న సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతు న్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీ షా పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరం నందు కలెక్టర్ ఆధ్వర్యంలో క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్, ఎన్నికల సన్నద్ధత పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, అయినప్పటికీ మరొకసారి ఈఆర్ఓలు సరి చూసుకోవాలని తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ పెంచల్ కిషోర్, ఈఆర్ఓలు కోదండ రామిరెడ్డి, చంద్రముని, నిషాంత రెడ్డి, కిరణ్‌కుమార్ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మఠం భూములు కొనుగోలు చేసి మోసపోవద్దు

- హథీరాంజీ మఠం పరిపాలన అధికారి భాస్కర్‌నాయుడు

తిరుపతిరూరల్, మార్చి6 ప్రభాతవార్త: పేదలు మఠం భూములలో ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసి, మోసపోరాదని, మఠం భూములు ఏనాటికైన మఠానికి చెందినవే అని పరిపాలన అధికారి కె.భాస్కర్‌నాయుడు స్పష్టం చేసారు. బుధవారం గాంధీరోడ్డులోని మఠం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుమ్మలగుంటలో హథీరాంజీ మఠానికి చెందిన 125 ఎకరాల భూమి ఉందని, ఆ భూమిలో ఇటీవల దాదాపు 150 ఇండ్లు నిర్మించారని తెలిపారు. అక్రమ నిర్మాణాలను నియంత్రణకు బుధవారం ఉదయం పోలీసులు, రెవెన్యూ అధికారుల సహకారంతో 8జెసిబిల సాయంతో మఠం భూములలో నిర్మించిన 40 అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు తెలిపారు. పేదలు కష్టించి ఆర్జించిన సొమ్ముతో తక్కువ ధరలకు మఠం స్థలాన్ని కొనుగోలు ఇళ్లు నిర్మాణాలు చేసి నష్టపోరాదని సూచించారు. మీరు ఇళ్లు నిర్మించుకుంటే మేము ఖచ్చితంగా తొలగిస్తామన్నారు. మఠం భూముల జోలికి రావద్దని సూచించారు. ప్రజల ఆలోచన దోరణి మారాలని సూచించారు. తుమ్మలగుంటలో హథీరాంజీ మఠానికి చెందిన భూములను ఎవరికి లీజుకు ఇవ్వలేదని, ఆక్రమణదారులకు ఎలాంటి హక్కులు లేవని తెలిపారు.

పేదలకు అండగా నిలిచిన మోహిత్‌రెడ్డి

తుమ్మలగుంటలో హథీరాంజీ మఠం భూములలో పేదలు నిర్మించుకున్న రేఖుల షేడ్ నిర్మాణాలను తొలగించరాదని తుడ చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అడ్డు తగిలారు. పేదలకు అన్యాయం జరుగుతుంటే సహించేది లేదని హెచ్చరించారు. బుధవారం తెల్లవారుఝామున మఠం అధికారులు పోలీసులు, రెవెన్యూ సహకారంతో పేదోళ్ళ గూడును తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎలాగైన ఎమ్మెల్యే స్వంత ఊరులో తమ ప్రాబల్యం పెంచుకోవటానికి పులివర్తి నాని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. చంద్రగిరి నియోజకవర్గంలో పేదల పక్షాన నిలబడని నాని కేవలం ఓటర్లను కైవసం చేసుకోవడానికే డ్రామ ఆడుతున్నాడని తెలిపారు.

శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానము
ఫోన్: 08578- 222240, టోల్‌ఫ్రీ నెం.1800 258 4999
శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా (ఆం.ప్ర)
మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల ఆహ్వానం

తేది : 3-3-2024 నుండి 16-03-2024 వరకు

స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మాఘ బహుళ అష్టమి తేది 3-03-2024 ఆదివారం నుండి ఫాల్గుణ శుద్ధ సప్తమి 16-03-2024 శనివారము వరకు శ్రీ జ్ఞానప్రసూనాంబ దేవి సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించబడును. ఈ బ్రహ్మోత్సవాలలో యావన్మంది భక్తులు పాల్గొని, శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించి, తీర్థ ప్రసాదములు స్వీకరించి, శ్రీస్వామి అమ్మవార్ల కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని కోరుకుంటూ..

08-03-2024 మహా శివరాత్రి నందిసేవ రాత్రి 9.30గం.లకు
9-03-2024 రథోత్సవం ఉదయం 11గం.లకు తెప్పోత్సవము రాత్రి 8గం.లకు
10-03-2024 కళ్యాణోత్సవం గజ-సింహ వాహన సేవ
12-03-2024 గిరిప్రదక్షిణ (కొండ చుట్టు)
14-03-2024 పల్లకీ సేవ తీర్థవారి ధ్వజావరోహణము

రాహుకేతు నిలయం - శ్రీకాళహస్తీశ్వరాలయం
మూగజీవులకు ముక్తిని ప్రసాదించిన దివ్యక్షేత్రం

శ్రీ బియ్యపు మధుసూధనరెడ్డి
శాసనసభ్యులు,
శ్రీకాళహస్తి నియోజకవర్గం

అందరూ ఆహ్వానితులే

యస్.వి.నాగేశ్వరరావు
స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్,
మరియు కార్యనిర్వహణాధికారి
శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా

గోసంరక్షణశాలలో అగ్నిప్రమాదం

–రూ.10లక్షల ఆస్థినష్టం

పలమనేరు,మార్చి 06,ప్రభాతవార్త:
పలమనేరు మండలంలోని గోసంరక్షణశాలలో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది.ఎస్ఎఫ్ఓ మనోగరన్ కథనం మేరకు.... మండలంలోని గోసంరక్షణశాలలో పశువుల కోసం సుమారు 15 ఎకరాలలో సాగుచేస్తున్న గడ్డిలో ఒక్కసారిగా మంటలు చలరేగడం జరిగిందని,గోసంరక్షణ సిబ్బంది సమాచారం మేరకు సంఘటన స్థలానికి తమ సిబ్బందితో కలసి చేరుకుని సుమారు 4గంటల సమయం శ్రమించి అగ్నిని అదుపుచేశామన్నారు.ఈ ప్రమాదంలో సుమారు రూ.10లక్షల విలువ చేసే డ్రిప్పుపైపులు, గేట్‌వాలతో పాటు ప్లాస్టిక్ పైపులు మంటలకు ఆహుతైయిందని గోసంరక్షణ సిబ్బంది తెలిపారు.

టౌన్‌బ్యాంక్ ఛైర్మన్‌చే ఉచితంగా క్రీడాదుస్తులు పంపిణీ

కుప్పం, మార్చి 6 ప్రభాతవార్త కుప్పం టౌన్‌బ్యాంక్ ఛైర్మన్‌డా॥భాగ్యరాజ్‌ప్రభంజన్, గోనుగూరు సర్పంచ్ డా॥ దీప్తి తమ ధాతృత్వాన్ని చాటారు. గోనుగూరు పాఠశాలలోచదువుతున్న30మందివిద్యార్థినీ విద్యార్థులకు వారు ఉచితంగా క్రీడా దుస్తు లు పంపిణీ చేశారు.విద్యార్థులకుతమవంతుగాతఈసాయం అందించామన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచిపేరుతేవాలనివారు ఆకాంక్షించారు. కార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ డా॥ కంచర్ల సమక్షంలో తెదేపాలో చేరికలు

కుప్పం, మార్చి 6 ప్రభాతవార్త కుప్పం మున్సిపల్ పరిధి కొత్తపేట, బాబునగర్, మునసా స్వమిపురంలకు చెందిన సుమారు 45కుటుంబాలు ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో తెదేపాలో చేరారు. కొత్తపేటకు చెందిన కుట్టి,అనిల్ కె.కన్నన్ అధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్‌లు పార్టీ క ండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.కార్యక్రమంలో మున్సిపల్,మండల టిడిపి అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, నేతలు సత్యేంద్రశేఖర్, డా॥ వెంకటేష్, కృష్ణన్, ఆర్ఆర్ రవి, జయమ్మ, మంజు, మణి తదితరులు పాల్గొన్నారు.

లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు సమిష్టి కృషి చేయాలి

కుప్పం, మార్చి 6 ప్రభాతవార్త వచ్చే ఎన్నికల్లో కుప్పంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కొత్తపేట, కంగుందిలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంను ఆయన చేపట్టారు. తెదేపా అధికారంలో రాగానే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్నారు. కుప్పంలో వైకాపా పాలనలో అభివృద్ధి జరగలేదన్నారు. చంద్రబాబుతోనే కుప్పం అభివృద్ధి సాధ్యమని ప్రజలు చంద్రబాబుకు మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమాల్లో ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, నేతలు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, సత్యేంద్రశేఖర్, కన్నన్, డా॥ వెంకటేష్, అన్సర్, అప్పు,ఆర్ఆర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

దంతసంరక్షణ విద్యార్థులకు ఎంతో కీలకం

కుప్పంరూరల్, మార్చి 6 ప్రభాతవార్త విద్యార్థులకు దంత సంరక్షణ ఎంతో కీలకమని కుప్పం కెసి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ డా॥ మంజునాథ్ పేర్కొన్నారు. మండలంలోని అడవిబూదుగూరు పాఠశాలలో విద్యార్థులకు డా॥ మంజునాథ్ అధ్వర్ యంలో దంతసంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డా॥ భవ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పక రోజూ దంతాలు శుభ్రం చేసుకోవాలన్నారు. ఆహారం తిన్న తర్వాత కూడా దంతాలు శుభ్రం చేయాలన్నారు. తద్వారా నోట్లో ఉండే క్రిములు నశిస్తాయన్నారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా పేస్టు, బ్రష్‌లను అందించారు.ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహంకై రూ.లక్ష విరాళం

కుప్పంరూరల్, మార్చి 6 ప్రభాతవార్త
మండలంలోని కంగుంది దుర్గం వద్ద వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు లక్ష రూపాయల విరాళంను వాల్మీకి కులస్తులకు ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం అందజేశారు. వారు మాట్లాడుతూ కుప్పం చరిత్రకు సాక్ష్యమైన కంగుందిలో వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, స్థానిక నేతలు దివాకర్, తిరుపతి, షరీఫ్, జయరాంనాయుడు, మునాఫ్, ఎవి రవి, కౌన్సిలర్ సోమశేఖర్, చాంద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.అంతకుముందుస్థానిక శ్రీ కాళికాంబ అమ్మవారి ఆలయంలో చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు.

పేదలందరికీ జగనన్న ఇళ్లు మంజూరు

– ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్

కుప్పంరూరల్, మార్చి 6 ప్రభాతవార్త
అర్హులైన పేదలందరికీ జగనన్న ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్సీ, [illegible] పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కాలనూరు గ్రామంలో అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ, కాలనూరులో 16లక్షలు, మోట్లచేనులో25లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 2019లో పాదయాత్ర సందర్భంగా ప్రజల కష్టాలను చూసి చలించిన సిఎం జగనన్న అధికారంలో రాగానే ప్రజలకు నవరత్నాలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రతి పేదవాడి సొంతింటి కల సాకారం చేసేందుకు పెద్ద ఎత్తున జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈసందర్భంగా డోలగుట్టకు చెందిన 35 తెదేపా కుటుంబాలు వైకాపాలో చేరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, వన్నియకులక్షత్రియ కార్పోరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను, జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, సర్పంచ్ పెరుమాళ్, ఎంపిటిసి బసవరాజు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలు సక్రమంగా నిర్వహించాలి : మస్తానయ్య

చౌడేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త
ఈనెల 18న జరగబోయే టెన్త్ పరీక్షలను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్సీ సీమ్యాట్ డైరెక్టర్ మస్తానయ్య అన్నారు. బుధవారం స్థానిక ఉన్నతపాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాడు-నేడు పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. భవనాలకు కావాల్సిన వస్తువులను వెంటనే అమర్చాలని అధికారులకు సూచించారు. ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, సిఆర్‌పి రఘు, ఉపాధ్యాయులు మురళీ, ఈశ్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబైన శైవక్షేత్రాలు

గంగాధర నెల్లూరు మార్చి 6 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొట్రకోణ గ్రామంలో వెలసి వున్న శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు అర్చకులు కృష్ణమూర్తిశర్మ తెలిపారు.ఈ ఆలయం వేల సంవత్సరాల చరిత్ర కలిగి చేళ రాజులచే నిర్మించబడినది తీర్థక్షేత్రంగా ప్రసిద్ధి కాంచినది. శివరాత్రి పర్వదినాన గురువారం ఉదయం వృషభవాహన పూజ మహా రుద్రాభిషేకపూజలు శనివారం అమ్మవారికి చందనాలంకరణ మహారుద్రాభిషేకం మహాన్వసలింగోద్భవ రుద్రాభిషేక పూజలను వేదమంత్రాలు నడుమ భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ప్రధాన కార్యదర్శి యుగంధర్ ఆచారి తెలిపారు. మహాశివరాత్రి రోజున ప్రత్యేక పుష్పాలతో స్వామి అమ్మవార్లను అలంకరించి భక్తులకు దర్శన భాగ్యంతో పాటు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.అనంతరం వీధి నాటకంతో పాటు పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

పోలింగ్ కేంద్రాల్లో పక్కా ఏర్పాట్లు

– కమిషనర్ డాక్టర్ జె.అరుణ

చిత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త:
నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎలక్షన్ కమీషన్ నిర్దేశించిన మేరకు సౌకర్యాలు కల్పించి పూర్తి చేయాలని ఎఆర్ఓ, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై బుధవారం కమీషనర్ డాక్టర్ జె.అరుణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వార్డు అమినిటీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంప్, విద్యుత్ సౌకర్యం, ఫర్నిచర్, మరుగుదొడ్లు, నీటి సరఫరా తప్పనిసరిగా వుండాలన్నారు. సూపర్‌వైజింగ్ అధికారరులు ప్రత్యేక పరిశీలన చేసిన ఎఎఫ్ఎం సౌకర్యాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే నగర పాలక సంస్థ పరిధిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సర్వే వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ ఇంజనీరింగ్ అధికారులు, వార్డు కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంఇ గోమతి, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, డిఇలు వెంకటప్రసాద్, రమణ, ఎఇలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ప్రభాకర్

బంగారుపాళ్యం, మార్చి 6 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా పూతలపట్టు ప్రభాకర్‌ను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నియమించింది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అధికార ప్రతినిధుల నియామకంను ప్రదేశ్ కాంగ్రెస్ చేపట్టింది. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధిగా పూతలపట్టుకు చెందిన ప్రభాకర్‌ను పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మాణిక్ ఠాకూర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పాలేరులో చౌకదుకాణం ప్రారంభం

బంగారుపాళ్యం, మార్చి 6 ప్రభాతవార్త: మండలంలోని పాలేరు నందు ప్రభుత్వ చౌకదుకాణంను టిడిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ మురళీమోహన్ ప్రారంభించారు. గ్రామానికి చెందిన మునిరత్నం డీలర్‌గా నిత్యవసర వస్తువులను పంపిణీ చేసేవాడు. ఇతనిపై అధికార పార్టీ వర్గీయులు తప్పుడు కేసులు బనాయించి దుకాణంను మార్పు చేశారు. ఈ విషయంపై మునిరత్నం నాలుగు సంవత్సరాలుగా కోర్టులో పోరాడి తిరిగి చౌక దుకాణంను పొందాడు. ఇందుకు గాను మండలంలోని టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు జయప్రకాష్, జనార్ధన్‌గౌడు, మాజీ ఎఎంసి ఛైర్మన్ జయచంద్రనాయుడు, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ హేమచంద్రనాయుడు, పలువురు టిడిపి నాయకులు అభినందించారు.

అన్నా క్యాంటీన్‌లో అన్నదానం

బంగారుపాళ్యం, మార్చి 6 ప్రభాతవార్త: మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతి రోజు పేదలకు అన్నా క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండల వాణిజ్య విభాగ అధ్యక్షుడు భాష్యం వంశీచౌదరి జన్మదినంను పురస్కరించుకొని పేదలకు అన్నదానం చేపట్టారు. ఇందులో మండల టిడిపి నాయకులు జయప్రకాష్, జనార్ధన్‌గౌడు, జయచంద్రనాయుడు, సుదర్శన్‌నాయుడు, రమేష్, హేమచంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు. ప్రతి రోజు పేదలకు మధ్యాహ్నం ఉచితంగా అన్నదానం చేస్తున్నామని జయప్రకాష్‌నాయుడు తెలిపారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

చిత్తూరు రైల్వేస్టేషన్ సదుపాయాలను మెరుగుపరచండి

– దక్షిణ మధ్య రైల్వే ఏజియంకు వినతి

చిత్తూరురూరల్, మార్చి 6 ప్రభాతవార్త: చిత్తూరు రైల్వేస్టేషన్ తనిఖీ, పరిశీలనకు విచ్చేసిన దక్షిణ మధ్య రైల్వే గుంతకల్ డివిజన్ ఏజియం ధనంజయులకు భారతీయ జనతా పార్టీ ప్రతినిధి బృందం, సిఎస్‌సిడిఎస్ సభ్యులు కలసి రైల్వేస్టేషన్‌లోని సమస్యలు, అభివృద్ధి అంశాలపై వినతి పత్రం అందజేసారు. బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు మాట్లాడుతూ చెన్నై నుంచి మదనపల్లి మంజురూ చేసిన రైలును నడపాలనీ, అలాగే చెన్నై నుంచి వేలూరు కంటోన్మెంట్ వరకు నడుసున్న రైలును చిత్తూరు వరకు పొడిగించాలనీ, జిల్లా ప్రధాన కేంద్రమైన చిత్తూరులో హౌరా, యశ్వంత్‌పూర్, కన్యాకుమారి, పూనా, తిరుపతి రామేశ్వరం, హటియ యశ్వంతపూర్, రామేశ్వరం బోఖా, హౌరా పాండిచ్చేరి రైళ్లను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎంజి రామభద్ర, బ్రహ్మానందరెడ్డి, తోటపాళ్యం వెంకటేష్, సునీల్‌కుమార్, జయచంద్ర, రెడ్డిమస్తాన్, వేలు, సిఎస్‌సిడిఎస్ సభ్యులు తాండవమూర్తి, శివకుమార్, మల్లికార్జునరావు, కృష్ణసింగ్, సత్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సాధారణ వైద్య పరీక్షలు

చిత్తూరురూరల్, మార్చి 6 ప్రభాతవార్త: చిత్తూరు పట్టణం, మార్కెట్ వెనుకవైపు వున్న జైహింద్ పాఠశాల నందు బుధవారం సత్యసాయిసేవా సమితి సభ్యులు సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ మెడికల్ ఇన్‌ఛార్జ్ జి.కె మనోహర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలతో పాటు ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పరీక్షలపై అవగాహన తదితరవాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సమితి కన్వీనర్ శేషనారాయణ, సభ్యులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం ఎన్నికల ఇన్‌చార్జిగా రాఘవ

కార్వేటినగరం,మార్చి 6 ప్రభాతవార్త: గంగాధరనెల్లూరు నియోజకవర్గంలోని ఆరుమండలాలకు జనసేన పార్టీ తరపున కార్వేటినగరం మండలానికి ఎన్నికల ఇన్‌చార్జిగా రాఘవని నియమించినట్లు పొన్నా యుగంధర్ తెలిపారు. పెనుమూరు మండలానికి భానుప్రసాద్,ఎస్.ఆర్.పురంకు హరీశ్వర్,జిడినెల్లూరు మండలంకుజయపాల్‌రాజు,వెదురుకుప్పంకు యతీశ్వ ర్‌రెడ్డి ,పాలసముద్రంకు వెంకటేష్‌లను నియమించి నట్లు తెలిపారు.నియోజకవర్గ కార్యదర్శిగా అన్నామలై,మండల బూత్‌కన్వీనర్ మండి సురేష్‌రెడ్డిలు ఎంపిక య్యారన్నారు. యుగంధర్ ఆదేశాల మేరకు జిడినెల్లూరు నియోజకవర్గంలో ఉమ్మడిఅభ్యర్థి డాక్టర్ థామస్‌ని అఖండ మెజారిటీతో గెలిపించుకొనే దిశగా ముందుకు వెళ్ళాలని సూచించారు.

జగనన్నను ముఖ్యమంత్రిని చేద్దా : పెద్దిరెడ్డి

చౌడేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని రెండవ సారి ఎన్నుకొందామని రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి పిలుపు నిచ్చారు. " మేము సిద్ధం – ఎన్నికలకు మా బూతు సిద్ధం "కార్యక్రమంలో భాగంగా మండలంలోని పరికిదొన, గడ్డంవారిపల్లి, పెద్దకొండామర్రి, పెద్దయల్లకుంట్ల, చౌడేపల్లి తదితర గ్రామ పంచాయతీల్లో ప్రజలు, కార్యకర్తలతో మమేకమయ్యారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించాలన్నారు. అనతరం ఎన్నికల్లో వైకాపా గెలుపుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మునితుకారామ్, జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, ఎంపిపి గాజుల రామ్మూర్తి, వైకాపా మండలాధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు, ఉపాధ్యక్షుడు నరసింహులుయాదవ్, సుధాకర్‌రెడ్డి, బోయకొండ ఆలయ ఛేర్మన్ నాగరాజరెడ్డి, సింగిల్‌విండో ఛేర్మన్ రవిచంద్రారెడ్డి, తొండా శ్రీరాములు, రూపారేఖా, ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగమ్మ సేవలో జనరల్ పోస్టు మాస్టర్ మూర్తి

బోయకొండ(చౌడేపల్లి), మార్చి 6 ప్రభాతవార్త శక్తిస్వరూపిణి బోయకొండ గంగమ్మను ఎపి జనరల్ పోస్టల్ అధికారి డిఎస్‌విఆర్ మూర్తి దర్శించుకొన్నారు. ఆయనకు ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళిలు స్వాగతం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. మండపంలో వేదపండితులచే వేదాశీర్వాదం, అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. ధర్మకర్త మండలి సభ్యరాలు బుడ్డమ్మచెన్నరాయుడు ఆలయ అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

సోదరులను కలిపిన తల్లి ఉత్తరక్రియలు

– మళ్లీ వైసీపీ గూటికి కిలివేటి విజయ్

తడ, మార్చి 6 ప్రభాతవార్త తల్లి ఉత్తరక్రియలు ఆమె కొడుకులను మళ్లీ ఒక్కటి చేశాయి. తడ మండలం కాదలూరు పంచాయతీ సర్పంచ్ కిలివేటి మస్తానమ్మ ఇటీవల మృతిచెందారు. బుధవారం ఆమె ఉత్తరక్రియలు కాదలూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మధ్య అన్నతో విభేదించి తమిళనాడుకు చెందిన వికెసి అనే పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజీవయ్య తమ్ముడు కిలివేటి విజయ్ తల్లి సాక్షిగా మళ్లీ సొంత పార్టీలో చేరారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి వీరిద్దరినీ కలపడానికి కృషి చేశారు. బుధవారం ఉదయం ఉత్తరక్రియలకు హాజరైన విజయ్‌తో మాట్లాడి మళ్లీ వైసీపీ టికెట్ తెచ్చుకున్న సంజీవయ్యను కష్టపడి గెలిపించుకోవాలని చెప్పారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే సంజీవయ్య తల్లి ఉత్తరక్రియల్లో మళ్లీ అన్నదమ్ములు కలవడం, తమ్ముడు అన్నను క్షమాపణలు కోరడం, విజయ్ సహచరులు సైతం ఈ సందర్భంగా సంజీవయ్య చెంతకు రావడం వంటి సంఘటనలు ఆయన వర్గీయుల్లో ఆనందాన్ని తెచ్చాయి. కాదలూరు సర్పంచ్ మస్తానమ్మ ఉత్తరక్రియలకు బుధవారం రాజకీయాలకు అతీతంగా పలువురు నాయకులు తరలివచ్చారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

తడ, మార్చి 6 ప్రభాతవార్త
తడ మండలం కారూరుమిట్ట వద్ద ఈ నెల 3న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి బుధవారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. తమిళనాడులోని ఆరంబాకంకు చెందిన వంటమాస్టర్ మణికందన్(36) మోటార్‌బైక్‌లో వెళుతూ ప్రమాదానికి గురై రోడ్డుపక్కన పడి ఉండగా స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారని, వారు మొదట ఎళావూరులోను, అనంతరం చెన్నైలోని ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడే బుధవారం ఉదయం మృతిచెందినట్లు పోలీసులకు ఫిర్యాదుచేశారు.ఈమేరకుతడఎస్ఐ నరసింహారావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త గూడూరు పట్టణంలో ప్రజా సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సిఆర్ రెడ్డి పేరు మీద డాక్టర్ సిఆర్ రెడ్డి ఆరోగ్య సంజీవిని అనే కార్యక్రమం ద్వారా డాక్టర్ జనార్ధన్ రెడ్డి, డాక్టర్ రోహిణి సంపూర్ణ సహాయసహకారాలతోఎయిడ్స్ వ్యాధిగ్రస్తులుజీవన ప్రమాణాలు పెంచడం కోసం వ్యాధి బాధితులు 30 మందికి ప్రతి నెల పౌష్టికాహారం ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రవికుమార్ చేతులు మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వాచ్‌షాప్ రాము, కుమార్ నాయుడు, ఆక్వా రమేష్, పిల్లిలశీను,పోతిరెడ్డిపెంచలయ్య,సంచిమునిప్రసాద్, నాగరాజు, సివిఆర్ న్యూస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జనరిక్ ఔషధ మందులతో అధిక ప్రయోజనం

డిసిఎల్ఓ రవి రాజశేఖర్

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం లభించే జనరిక్ మందులను ప్రజలు కొనుగోలు చేసుకోవాలని డివిజనల్ కోఆపరేటివ్ అధికారి రవి రాజశేఖర్ తెలిఆరు. బుధవారం గూడూరు పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయం ఆవరణంలో ప్రధానమంత్రి జన ఔషదీ కేంద్రాన్ని డిసీఎల్ఓ మాట్లాడుతూ దేశంలో ప్రతి పేదవాడికి ఎలాంటి ఆర్థిక భారం కాకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య ప్రయోజనం కలిగేలా ప్రధానమంత్రి జన ఔషదీ కేంద్రాలను దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నారన్నారు. గూడూరు మండలంలోని ప్రజలకు ఉపయోగపడే విధంగా పిఏసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిందని ఛైర్మన్ అట్ల శ్రీనివాసులు రెడ్డి, సిఈఓ యనమల నారాయణల కృషి చేశారన్నారు. అనంతరం డిసిఎల్ఓ చేతులు మీదుగా తొలిసారిగా జనరిక్ మందులను విక్రయించగా ఛైర్మన్, సిఇఓ తదితరులు కొనుగోలు చేసారు. ఈ కార్యక్రమంలో గూడూరు నెం 24 పిఏసిఎస్ ఛైర్మన్ అట్ల శ్రీనివాసులు రెడ్డి, గూడూరు ఎంపిపి బూదూరు గురవయ్య, గూడూరు నెం పిఏసిఎస్ సిఈఓ యనమల నారాయణ, మనుబోలు కృష్ణయ్య, రవీంద్ర రాజు, తిప్పగుంటపాలెం పిఏసిఎస్ సిఈఓ రామానాయుడు, మాజీ ఏఎంసి ఛైర్మన్ బాబు రెడ్డి, మాజీ డైరెక్టర్‌లు జనార్ధన్ రెడ్డి, మంగలపూరు సర్పంచ్ వసంత రెడ్డి, వైసిపి నాయకులు మిటాత్మకూరు ఉప సర్పంచ్ రమణారెడ్డి, రమేష్ యాదవ్, చంద్రమోహన్ యాదవ్, దయాకర్ రెడ్డి, సిబ్బంది నారాయణ రెడ్డి, రాజా పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి

మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త వైసిపి, అరాచక పాలనతో రాష్ట్రం అధోగతి పాలైందని మాజీ ఎమ్మెల్యే, గూడూరు నియోజకవర్గ టిడిపి – జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే, గూడూరు నియోజకవర్గ టిడిపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ధ్వజమెత్తారు. బుధవారం గూడూరు పట్టణంలో 2 వేల మంది టిడిపి – జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో టవర్ క్లాక్ సెంటర్ నుండి టిడిపి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కటకరాజా వీధిలో జహాంగీర్, మిత్రబృందం ఆధ్వర్యంలో క్రేన్‌తో భారీ గజమాలను వేసి మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఓపెన్ టాప్ వాహనంలో మాజీ ఎమ్మెల్యే ర్యాలీలో పాల్గొన్నారు. గూడూరు పట్టణంలోని గమళ్లపాలెం టిడిపి కార్యాలయంలో 500 మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ పసుపులేటి సిద్ధయ్య నాయుడు, నాలి మధుసూధన్ యాదవ్, ముప్వా చరణ్ యాదవ్‌లతో పాటు గూడూరు, చిల్లకూరు మండలాల నుండి సుమారు 500 మంది యువత టిడిపిలో చేరారు. అనంతరం మన గూడూరు మన సునీల్ ఆడియో సాంగ్ సిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మైనారిటీ నాయకులు షేక్, జహాంగీర్, ముమ్మద్ వెంకటేశ్వర్లు, ఆర్ఎస్కే సద్దాం హుస్సేన్, వేముల సునీల్,టీఎన్ఎస్ఎఫ్రాష్ట్రనాయకులుహసనాపురంవెంకటేష్,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త 2022 సంవత్సరంలో నాయుడుపేట మండలం అన్నమేడు గ్రామంలో జరిగిన హత్య కేసులో నిందితుడికి బుధవారం యావజ్

తిరుపతి డివిజన్

ఎంఎల్ఏచే ఏకలవ్య విగ్రహావిష్కరణ

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం అక్కూర్తి గిరిజన కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏకలవ్య విగ్రహాన్ని బుధవారం శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి ఆవిష్కరించారు. ఇక్కడే ఆత్మీస సమావేశాన్ని పార్టీ నాయకులు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ఏకలవ్య కులస్థుల ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వారి నుద్దేశించి మాట్లాడుతూ వీరి లక్ష్యం, కృషి అభినందనీయం అన్నారు. ఈ సమావేశంలో ఏకలవ్య రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండశంకరరావు, ప్రధానకార్యదర్శి చిరంజీవి, జిల్లా ప్రధానకార్యదర్శి దాసా సుబ్రమణ్యం, జిల్లా అధ్యక్షుడు దాసా రామయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, తమిళ రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాళ్, మేకల కిరణ్‌కుమార్, వైకాపా మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు భానుమూర్తి యాదవ్, హరినాథ్‌రెడ్డి, ఎంపిటిసి రాములమ్మ, సర్పంచ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి మా నాన్న అజెండా:పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధియే అజెండా మా నాన్న మధుసూధనరెడ్డి పరిపాలిస్తున్నారని ఆయన తనయ బియ్యపు పవిత్రారెడ్డి బుధవారం మండలంలోని చెర్లోపల్లి పంచాయతీలోని చెర్లోపల్లి, దళితవాడ, అరుంధతి వాడలలో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేపట్టి అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగు ంట, తొట్టంబేడు మండలాల ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి ఎన్నికల షెడ్యూల్ విడుదల కాక ముందే గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో చెర్లోపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పరిపాలించిన వారు చేయని చేపట్టని అభివృద్ధిని తన తండ్రి చేపట్టారన్నారు. దేవుడు ఊరేగించే కొండచుట్టూ రోడ్డు నాలుగుమాడావీధుల్లో భూగర్భ విద్యుత్ లైన్లు, అలాగే కొత్తగా అందాన్నిచ్చే ఎల్ఇడి లైట్లు శ్రీకాళహస్తి నుంచి పల్లం వరకు డబుల్‌రోడ్డు ఇలా అభివృద్ధియే అజెండాగా పరిపాలిస్తున్నారని వివరించారు. ఆమెతో పాటు వయ్యాలకృ ష్ణారెడ్డి, సర్పంచ్ పుష్పాంజలి, పాలసరఫరాసంఘచైర్మెన్ మధుసూధన్‌నాయుడు ఎంపిటిసి సునీతరెడ్డి, వైయస్ ఎంపిపి భానుయాదవ్, కుసుమమ్మ, వెంకటేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జోరందుకుతున్న తెదేపా ప్రచార కార్యక్రమాలు

.తొట్టంబేడు, మార్చి 6 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగు దేశంపార్టీ ప్రచార కార్యక్రమాలు జోరందుకున్నాయి. ఈనేపథ్యంలో బుధవారం మండలంలోని తొట్టంబేడు గ్రామం, బీడి కాలనీ, సిఆర్ఎన్ కండ్రిగలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసంద ర్భంగా నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బొజ్జలవెం కటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జలరిషితారెడ్డి ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమెతో పాటు రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, మండల అధ్యక్షుడు గాలిమురళీనాయుడులను భారీపూలమాలతో క్రేన్ ద్వారా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి అర్చనాదేవి, మాజీ జడ్పీటిసి వెంకటాచలం, మాజీ సర్పంచ్ మునిరత్నం, ప్రతాప్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, గ్రామ నాయకులు వెంకటేశ్వర్లు, బాలసుబ్రమణ్యం, భాస్కర్, చెంచుమనిప్రసాద్, సుధాకర్, మణిబాబు, సుబ్రమణ్యం, కుమార్‌నాయుడు, వీరభద్రయ్య, రమేష్‌బాబు, చలమరెడ్డి, పురుషోత్తంనాయుడు, యస్‌పిబాబురావు, అమ్ములు, నరసయ్య, లక్ష్మమ్మ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో బిజెపి విస్తృత ప్రచారం

తొట్టంబేడు, మార్చి 6 ప్రభాతవార్త బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాలతో, రాష్ట్ర కార్యదర్శి మరియు నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా.ఆనంద్ కుమార్ సూచనలతో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బిజెపి నాయకులు అలుపెరగకుండా పర్యటించి కోలా.ఆనంద్ గెలుపుకోసం విస్తృతం చేశారు. ఇందులో భాగంగా మండలంలోని చియ్యవరం, బిసి కాలానీ, చేమూరు గ్రామాల్లో ప్రతి ఓటరు యొక్క ఇంటికి వెళ్ళి మోదీ సంక్షేమ పథకాల గురించి తెలుపుతూ కరపత్రాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటిగోపాల్, మండల పార్టీ అధ్యక్షుడు వేడాం.కృష్ణయ్య, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిరవి ఆచారి, పలువురు మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు..డిపోమేనేజర్

.తొట్టంబేడు, మార్చి 6 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీకాళహస్తి ఏపిఎస్ఆర్టీసి డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని డిపో మేనేజర్ రాజవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి-తిరుపతి మార్గంలో ప్రతి 5నిమిషాలకు బస్సు సౌకర్యం ఉంటుందని అదేవిధంగా నాయుడుపేట మార్గంలో ప్రతి 30 నిమిషాలకు బస్సు సౌకర్యం కలదని పిచ్చాటూరు మార్గంలో ప్రతి 20 నిమిషాలకు బస్సు సౌకర్యం ఉందన్నారు. నాన్‌స్టాప్ బస్సులు శ్రీకాళహస్తిలోని బ్రిడి వద్ద ఉన్న స్వర్ణముఖి పాయింట్ నుంచి నడుతామని వివరించారు. అదేవిధంగా ఆర్డినరీ బస్సులు శ్రీకాళహస్తి బస్టాండు వరకు నడుపుతామని చెన్నైకి అదనంగా 10 బస్సు సర్వీసులు నడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రపంచంలోని ప్రసిద్ధిచెందిన పురాతన ఆలయంగా గుడిమల్లంకు ఉదయం 10గంటలకు, మద్యాహ్నం 1.30గంటలకు, సాయంత్రం 4గంటలకు బస్సు సౌకర్యం ఉందన్నారు. జీవిపురం కోనమల్లేశ్వరస్వామి ఆలయానికి ఉదయం 1గంటకు మద్యాహ్నం 1గంటకు, సాయంత్రం 4గంటలకు బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. అవసరాన్ని బట్టి బస్సులు నడుపుతున్నామన్నారు. భక్తులు, ప్రయాణీకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రాజవర్ధన్‌రెడ్డి కోరారు.

ఇంటింటికి కమలం-నరేంద్రమోడీ సంక్షేమ పథకాలు

-గరికపాటి రమేష్‌బాబు

శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త

బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటిపురందేశ్వరి ఆదేశాల మేరకు రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ కో కన్వీనర్ సొట్టసుకుమార్ మరియు తమి ఉల్లాఖాన్ సహకారంతో శ్రీకాళహస్తి పట్టణంలోని 22 వార్డు కొండమిట్టలోని వాటర్ ట్యాంకు వీధిలో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షుడు గరికపాటిరమేష్‌బాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో కరపత్రాలు పంపిణీచేస్తూ నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వం అనేక విధాలుగా సంక్షేమం మరియు అభివృద్ధి పథకాలను ఇస్తున్నారని ప్రజలకు వివరించారు. ఆంధ్రాలో ఒకసారి అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గంలో కోలా.ఆనంద్ కుమార్‌కు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటిగోపాల్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమర్నాథ్, పట్టన ఓబిసి మోర్చా అధ్యక్షు డు కన్నావెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శిలుమద్దువాసుయాదవ్, పుణ్యాండిల్లీకుమార్, జరీనావహాబ్ పాల్గొన్నారు .

వైకాపా నుంచి టిడిపిలోకి 200కుటుంబాల చేరిక

శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త మేము సైతం అంటూ వైసిపి నఉంచి ముస్లిం కుటుంబాలు, క్రిస్టియన్ కుటుంబాలు మరియు యువత బొజ్జలసుధీర్‌రెడ్డి బాటలోనడుస్తున్నాయి. ఈనేపథ్యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుధీర్‌రెడ్డి అధ్యక్షతన పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, పట్టణ కార్యనిర్వహణాధికారి వజ్రంకిషోర్‌ల ఆధ్వర్యంలో జయరాంరావువీధి, ఇందిరానగర్‌నుంచి వైసిపి నుంచి యువతతో పాటు మరియు 200 కుటుంబాలు తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా సుధీర్‌రెడ్డి వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. సంక్షేమ పాలన రావాలంటే తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపుకోసం కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు, చెంచ్యనాయుడు, వాకచర్ల గుర్రప్పశెట్టి, బిజి.ప్రసాద్, డివి.నారాయణ, ఖాదర్‌బాషా, రఫి, మహ్మద్, యశ్వంత్, మణికంఠ, వివేక్, రాకేష్, మహేష్, లోకేష్, నవీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కామాక్షి అమ్మవారికి సింహవాహనం వితరణ

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం బొక్కసం పాళెంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కామాక్షి సమేత కోదండరామస్వామి ఆలయం అభివృద్ధికి ప్రణాళికా బద్ధం చర్యలు తీసుకుంటున్నామని మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఓ భక్తుడు అందించిన విరాళాన్ని ఆలయానికి అందించటానికి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి, పద్మమ్మ దంపతులు రూ.81వేలతో సింహావాహనం తయారు చేయించారు. అదే గ్రామానికి చెందిన పల్లమాల కమల, మునివాసు దంపతులు రూ.12వేలతో ంరెండు బెంచిలు, అలకేటి మునిరెడ్డి, సుబ్బమ్మ జ్ఞాపకార్థం రెండు హుండీలను అందించారు. వాటిని మాజీ చైర్మెన్ శ్రీనివాసులు ద్వారా ఆలయానికి అందించారు. ఆయన్ను గ్రామస్థులు సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ కప్పా సురేఖ, మాజీ సర్పంచ్ కప్పా సుబ్రమణ్యం, ఎంపిటిసి గోవిందరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, గురవయ్య, అర్చకులు సుబ్రమణ్యం శర్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

సిద్దేశ్వర స్వామి కోనలో మహాశివరాత్రి ఉత్సవాలకు లోకా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజీకి ఆహ్వానం

వరదయ్యపాలెం, మార్చి 6, ప్రభాతవార్త బుచ్చినాయుడు కండ్రిగ మండలం సిద్దేశ్వర స్వామి కోనలో ఈ నెల 8న మహాశివరాత్రి ఉత్సవములు నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ రాగమ్మ తిరుపాలయ్య, కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం ఆలయ కమిటీ వారు లోకా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన నుంచి సిద్దేశ్వర స్వామి కోనలు శివాలయంలో ప్రతి శివరాత్రికి ప్రత్యేక పూజలు జరుగునని భక్తులు వచ్చి వారి ముక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించాల్సి ందిగా కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు కె. ప్రతాప్ రెడ్డి, మాజీ విఆర్ఓ కె. శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ పి. సురేష్‌లు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

ఏర్పేడు, మార్చి6, ప్రభాతవార్త; మండలంలోని మునగలపాళ్యం జెడ్పీ హైస్కూల్ నందు మహాశివరాత్రి సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన అవగాహన ర్యాలీని ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని తెలిపారు, అమ్మాయిలకైతే 18సంవత్సరాలు, అబ్బాయిలకైతే 21 సంవత్సరాలు వచ్చే వరకు వివాహాలు చేసుకోకూడని తెలిపారు. ప్రగతి సంస్థ కో ఆర్డినేటర్ సుబాస్ మాట్లాడుతూ చిన్న వయస్సులు పెళ్లిల్లు చేసుకోవడం వలన పిల్లల భివిష్యత్తు నాశనం అవడమే కాకుండా అనారోగ్యాలకు గురౌతారని పేర్కొన్నారు. తర్వాత గుండ్లకండ్రిగ గ్రామంలోని అంగన్వాడీలో మదర్స్ కమిటీలతో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెస్ లావణ్య, ఏఎన్ఎం కస్తూరి, ఆశావర్కర్ కవిత, అంగన్వాడీ వర్కర్ శైలజ, ప్రగత సంస్థ ఆర్గనైజర్లు సుమలత, రాజేశ్వరమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎండీ పుత్తూరులో వియవంతంగా జగనన్న ఆరోగ్య సురక్ష

ఏర్పేడు, మార్చి6, ప్రభాతవార్త; మండలంలోని ఎండీ పుత్తూరులో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత విజయ వంతంగా నిర్వహించడం జరిగిందని సర్పంచి మోహనప్రియ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉదయం 9గంటలకు ప్రారంభమైనప్పటి నుంచి సాయంత్రం వరకు 391 మందికి గాను 218 మంది స్త్రీలు, 173 మంది పురుషులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని మరియు ముగ్గురు గర్భిణిలు, 74మంది కంటి పరీక్షలు చేయించుకోగా ముగ్గురికి శస్త్ర చిత్సకు సిపార్స్ చేయగా 9మందికి కంటి అద్దాలకు అనుమతినిచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో జనరల్ మెడిసిన్ డాక్టర్లు మధురిమ, రవీంన్రాథ్ ఠాగూర్, దీప, రెడ్డి బాలాజి, పాపానాయుడుపేట పిహెచ్‌సి పరిధిలోని సూపర్‌వైజర్లు, ఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

తిరుమల వసతికల్పన ఓఎస్‌డిగా నాయక్

తిరుమల, మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి తిరుమలలో వసతి కల్పనవిభాగం ఓఎస్‌డిగా సత్రేనాయక్ నియమితులయ్యారు. ఇక్కడ ఓఎస్‌డిగా పనిచేస్తున్న రామకృష్ణను ట్రెజరీకి బదిలీ చేశారు. బుధవారం టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. తిరుమలలో వసతికల్పనలో సామాన్యభక్తులకు తనదైన శైలిలో సేవలందించి గదుల కేటాయింపులో ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. సామాన్యభక్తులకు అందుబాటులో ఉంటూ సేవలందించారు. ఓఎస్‌డిగా రెవెన్యూ టాస్క్‌ఫోర్స్ ఎఈఓగా ఉన్న సత్రేనాయక్ నియమితులయ్యారు. భక్తులతో మమేకమైన సకాలంలో గదుల కేటాయింపుకు తనవంతు కృషి చేస్తానని నాయక్ తెలిపారు.

బిసిల సంక్షేమానికి కట్టుబడి వున్న టిడిపి

గాలి భానుప్రకాశ్

పుత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త : బిసిల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి వుందని ఆ పార్టీ నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసిల కోసం చంద్రబాబునాయుడు ప్రత్యేక పథకాలను కేటాయించారని తెలిపారు. పెన్షన్‌ను రూ. 4000 వేలకు పెంచడమే కాకుండా బిసిలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని తెలిపారు. బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తామన్నారు. బిసి సబ్‌ప్లాన్ నిధులు రూ. 75 వేల కోట్లను వైసిపి ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. టిడిపి ప్రభుత ్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిసి సబ్‌ప్లాన్ ద్వారా అయిదేళ్లలో ఒక లక్షన్నర కోట్లు ఖర్చు పెడతామన్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్‌ను వైసిపి ప్రభుత్వం 34 నుంచి 24 శాతానికి తగ్గించిందని దీని వల్ల 16,800 పదవులు బిసిలకు దక్కకుండా పోయాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బిసిలకు సంబంధించి ఆదరణ లాంటి 30 పథకాలను రద్దు చేశారని, తాము అధికారంలోకి రాగానే రూ. 5000 కోట్లతో ఆదరణ పరికరాలు ఇస్తామని తెలిపారు. బిసిలు తొలి నుంచి టిడిపికి వెన్నుముకలా వున్నారని, రానున న్న ఎన్నికల్లో బిసిల మద్దతు టిడిపికే వుంటుందని తెలిపారు.

సిఎం జగన్ అభివృద్ధికి దిక్సూచి

-ప్రభుత్వ భవణాలను ప్రారంభించిన తిరుపతి ఎంపి

సత్యవేడు, మార్చి06, ప్రభాతవార్త: మండలంలోని ఇరుగుళంలో వైసిపి మండల కన్వీనర్ సుశీల్‌కుమార్‌రెడ్డి అధ్వర్యంలో సచివాలయం, రైతుభరోషా కేంద్రాల కొరకు నిర్మించిన భవణాలను బుధవారం తిరుపతి ఎంపి గురుమూర్తి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అభివృద్ధికి దిక్సూచి అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలుచేయడంలో దేశానికే తలమానికంగా నిలిచిన ఘనత వైఎస్సా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సత్యవేడు సమన్వయకర్త రాజేష్ మాట్లాడుతూ భవిష్యత్‌లో ప్రజాక్షేమం కోసం మరింత కృషి చేసేందుకు రానున్న ఎన్నికల్లో వైకాపాను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ప్రతిమ, జడ్పీటీసి విజయలక్ష్మి, బీరేంద్రరాజు, నిరంజన్ రెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు.

తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యాక్ష్యుడుగా కొండూరు బాలరాజ్

సత్యవేడు, మార్చి06, ప్రభాతవార్త: మండలంలోని పివి పురం గ్రామ పంచాయితీకి చెందిన కొండూరు బాలరాజ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యాక్ష్యుడిగా ఎంపికయ్యారు.

ఆపార్టీ అధిష్టానం ఆమేరకు బుధవారం నియామక పత్రాన్ని అందించినట్లు బాలరాజ్ తెలిపారు. ఈనేపథ్యంలో ఆయన తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సత్యవేడ ఇన్‌ఛార్జ్ డాక్టర్ హెలెన్‌కు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు.

కమిషనర్ బదిలిఉత్తర్వులు రద్దు

శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు బదిలి ఉత్తర్వులను రద్దు చేస్తూ మున్సిపల్ డైరెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారి చేసారు. ఇక్కడ స్వల్ప కాలంగా పని చేస్తున్న రమేష్‌బాబును జంగారెడ్డిగూడెంకు బదిలి చేస్తూ ఇక్కడ చుడా అధికారి రాంబాబును నియమించారు. అయితే వివిధ కారణాలతో ఉన్నతాధికారులకు విన్నవించుకోగా బదిలి ఉత్తర్వులను రద్దు చేస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

గిరిజన కుటుంబాన్ని ఆదుకున్న సిపాయి

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రష్ అధినేత, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తన మార్కు సహాయ సహకారాలను అందిస్తున్నారు. గత ఏడాది గా ఆయన నియోజకవర్గంలోని పలు గ్రూమూల్లోనూ, పట్టణంలో కుటుంబ యజమాని మృతి చెందితే ఆదుకొనుటకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం మండలంలోని బివి పురం గిరిజనకాలనీకి కామూరి వెంకటసుబ్బయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అడవి, కొండల నడుమ ఉన్న బివిపురానికి చేరుకున్నారు. మృతుని భార్యకే. ఆదెమ్మను పరామర్శించారు. ఓదార్చారు. ఆదెమ్మకు సిపాయి భరోసా కింద 52 రకాల నిత్యావసర సరకులను అందించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ మౌనిక, డాక్టర్ వెంకటాద్రి, డాక్టర్ శ్రీను, మురళి, మూర్తి, నాగూర్‌రెడ్డి, మోహన్, మురగయ్య, హరి, భూషనం, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

పెద్దోళ్ళ ఇండ్లు తొలగించకుండా...పేదోళ్ళ ఇండ్లు తొలగిస్తే సహించం

-పేదోళ్ళకు అండ మేము ఉంటామని పులివర్తి నాని భరోసా

తిరుపతిరూరల్, మార్చి06 ప్రభాతవార్త:

తుమ్మలగుంటలో వున్న హథీరాంజీ మఠం భూములను స్థానిక ఎమ్మెల్యే తమ్ముడే పేదలకు విక్రయించి సోమ్ము చేసు కున్నారని, ఎదురించిన పేదల ఇండ్లను నిర్దాక్షణ్యంగా తొలగించడం దారుణమని ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపిం చారు. బుధవారం తుమ్మలగుంటలో వున్న హథీరాంజీ మఠం భూములలో అక్రమ నిర్మాణాల తొలగింపును నాని పర్యవేక్షించారు. మఠం భూములను బినామీ పేరుతో కౌలుకు పాడుకుని, ప్లాట్స్ వేసి ఎమ్మెల్యే తమ్ముడు విక్రయిస్తున్నాడని, ప్లాట్స్ కొనుగోలు చేసిన పేదలు ఇండ్లు నిర్మించుకుంటే ఎమ్మెల్యే తొలగించాలని ఆదేశాలు జారీ చేస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ, మఠం అధికారులు తొలగిస్తుండగా కొడుకు మోహిత్‌రెడ్డి వచ్చి పేదల ఇండ్లు తొలగించరాదని నాటకాలు ఆడుతున్నాడని ఏద్దేవ చేసారు. ఎమ్మెల్యే స్వంత ఊరులో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే మఠం అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, వేమూరు మధు, జనసేన నాయకులు దేవర మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

హథీరాంజీ కార్యాలయాన్ని ముట్టడించిన బడి సుధాయాదవ్

తిరుపతిరూరల్, మార్చి06 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ తుమ్మలగుంట గ్రామ లెక్కదాఖల సర్వేనెంబర్ 68. 74,75,79 లలో ఉన్న సుమారు 125 ఎకరాల హథీ రాంజీ మఠానికి చెందిన భూములు ఉన్నా యని, పేదలు ఆ భూములు కొనుగోలు చేసి ఇండ్ల నిర్మాణాలు చేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. బుధవారం తెల్లవారు ఝామున ముందస్తుగా ఎటువంటి నోటీసులు లేకుండాఆ మఠం అధికారులు 40 ఇండ్లను నిర్దాక్ష్యణ్యంగా కూల్చివేసారని బడి సుధాయాదవ్ ఆవేదన వ్యక్తం చేసారు. పేదల ఇళ్ళు తొలగించారని, పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం గాంధీరోడ్డులోని స్వామి హథీరాంజీ మఠం కార్యాలయాన్ని ఓబిసి ఫోరం రాష్ట్ర కన్వీనర్ బడి సుధా యాదవ్ ముట్టడించారు.

అభివృద్ధికి కృషి చేసిన వారిపై విమర్శించడం తగదు

నింద్ర, మార్చి 06 ప్రభాతవార్త : మండల అబివృద్ధికి కృషి చేసిన రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజాపై నింద్ర జడ్పీటీసి సభ్యులు మల్లీశ్వరి పరందామ యాదవ్ విమర్శిచడం తగదని నింద్ర యంపిపి దీపాజలంధర్‌రాజు అన్నారు. బుదవారం మండలంలోని అగరంలో మండలంలోని యంపిపి దీపా జలంధర్‌రాజు ఆద్వర్యంలో విలేకర్లు సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా నగరి నియోజకవర్గాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో కావలసిన నిధులు తీసుకొని వచ్చి జిల్లాలోని అన్ని నియోజకవర్గాని కంటే ఎక్కువ నిధులు తీసుకొని వచ్చి అబివృద్ధి చేస్తుంటే వాటిని చూసి ఒర్వలేక ఆర్‌కె రోజాను విమర్శించడం తగదని హెచ్చరించినారు. ఈకార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ వేణురాజు, కో ఆప్షన్ మెంబరు అనిల్, రాష్ట్ర వైకాపా యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, నాయకులు బాబురెడ్డి, మునిక్రిష్ణారెడ్డి, సెల్వం, రామ చంద్రారెడ్డి, తోయజాక్షిరెడ్డి, రామచంద్రయ్య, దామోధరం, దినకర్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనం పంచాయతీ వేలంపాట ఆదాయం17.98లక్షలు : ఇఓ

నారాయణవనం, మార్చి 6 ప్రభాతవార్త : నారాయణవనం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధ వారం ఉదయం 10గంటలకు సర్పంచ్ కెజి శారదమ్మ అధ్యక్షతన వేలంపాట జరిగింది. ఈ వేలంపాట ద్వారా పంచాయతీకి 17,98,100 రూపాయాల ఆదాయ ం వచ్చినట్టు పంచాయతీ కార్యనిర్వా హణాధికారి టిపి షణ్ముగం తెలిపారు. ముందుగా వారపుసంత ద్వారా 10లక్షల100రూపాయాల ఆదాయం, టూరిస్టు బస్టాండ్ 6.77లక్షలు, దినసరి కూరగాయల మార్కెట్ 60వేలు, జంతు వధశాల 21వేలు, రూముల ద్వారా 39,600 రూపాయాల ఆదాయం వచ్చినట్టు ఇఓ తెలిపారు. ఈ కార్య క్రమంలో శ్రీకాళహస్తీ డివిజన్ డిఎల్‌పిఓ, స్థానిక నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మశీ రంగంలో నూతన ఆవిష్కరణలు ఎంతో అవసరం

డాక్టర్ యం.నిరంజన్ బాబు

రామచంద్రాపురం, మార్చి 6 ప్రభాతవార్త:

ఫార్మశీ రంగంలో నూతన ఆవిష్కరణలు ఎంతో అవసరమని సెవెన్ హిల్

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో నేడు

5వ రజు 07.03.2024 నాగరాత్రి నాలుగవ తిరునాళ్ళు
మాఘ బహుళ ద్వాదశి గురువారం ఉదయం 9గం.లకు
హంస-శుక వాహనసేవ
ఉభయదాతలు: కీ.శే. యస్.ఐ. ముద్దుకృష్ణారెడ్డి గారు
42 ఎకరాల భూదాత జ్ఞాపకార్థం
చుక్కల నిడిగల్లు గ్రామం
రాత్రి : 8. గంటలకు శేష వాహనం-యాళి వాహనసేవ
ఉభయదాతలు: శ్రీ పేట జనార్ధన్‌రావు గారు, అడ్వకేట్, శ్రీకాళహస్తి.
కీ.శే.పి.క్రిష్ణమ్మ గారి జ్ఞాపకార్థం

ఆకట్టుకున్న శివనాటక కళానిలయం నృత్యరూపకం

ప్రభాతవార్త-శ్రీకాళహస్తిరూరల్

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ధూర్జటి కళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. ఇందులో భాగంగా తిరుచానూరుకు చెందిన శివనాటక కళానిలయం నృత్యరూపకం భక్తులను తన్మయత్వానికి గురిచేసింది. అనంతరం శివాన్స్ డ్యాన్స్ అకాడమీ హైదరాబాదువారిచే నృత్య ప్రదర్శన, గుడిమల్లంకు చెందిన పి.దేదీప్య, పి.ధనలక్ష్మిల నృత్య ప్రదర్శన, బి.శాంతిప్రియ భక్తిరంజని, సి.కీర్తనారెడ్డి, సి.విమలరెడ్డిల భక్తిరంజని, టి.మోక్షశ్రీ నృత్య ప్రదర్శన బ్రహ్మశ్రీ డా.వద్దిపర్తి పద్మాకర్‌చే అష్టావధాన కార్యక్రమం, హైదరాబాదుకు చెందిన నదియా నృత్యవిహార్ నృత్యరూపకం, రీగన్ డ్యాన్స్ అకాడమీ, మహాశివన్ కర్నాటక వారిచే నృత్య ప్రదర్శన, పట్టణానికిచెందిన కెవి.నాట్యాలయం కృష్ణవేణి బృందంచే నృత్య ప్రదర్శన, సాధ్వి సంగీత నృత్య అకాడమీ సుగుణ తిరుతికి చెందిన వారి నృత్య ప్రదర్శన, అనంతరం నాటక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాకారులకు ఆలయాధికారులు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందించి స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలను అందించారు.

అలరించిన చిన్నారుల భక్తిరంజని

ప్రభాతవార్త-శ్రీకాళహస్తిరూరల్

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధూర్జటి కళా ప్రాంగణంలో బుధవారం మధ్యాహ్నం పట్టణంలోని ద స్కూల్‌లో చదువుతున్న సి.కీర్తనారెడ్డి, సి.విమలేష్‌రెడ్డి అనే చిన్నారులు అలరించిన భక్తిరంజని కార్యక్రమం ఆహుతులను అలరించింది. ఈ చిన్నారులు ఐదు భక్తిగీతాలు ఆలపించారు. ఇవి ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. అతి చిన్నవయస్సులోనే ఈ చిన్నారులు మంచి స్వరంతో ఆలపించడం చూసి పలువురు భక్తులు, పట్టణ ప్రజలు వీరిని అభి నందించారు. అనంతరం చిన్నారులను ఆలయాధికారులను సత్కరించి ముక్కంటి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో ఆలయాధికారులు పాల్గొన్నారు.

నిత్యాన్న ప్రసాదానికి రూ.5లక్షల విరాళం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి భక్తుల నుంచి భూరి విరాళాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం వైయస్‌రాజశేఖర్‌రెడ్డి కడప జిల్లా రాజంపేటకు చెందిన ఎంపి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తరువాత ఇఓ నాగేశ్వర రావును కలసి నిత్యాన్న ప్రసాదానికి విరాళం అందించాలని కోరారు. దాంతో వారు రూ.5లక్షల 116లు విరాళంగా అందించారు. వారికి స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలతో పాటు వేదపండితులతో ప్రత్యేకా శీర్వచనాలు అందించారు.

ధూర్జటి కళా ప్రాంగణంలో నేడు

07.03.2024 గురువారం : శేష-యాళి వాహనసేవ

ఉదయం:8గం. నుంచి -పిళ్ళారి బత్తినయ్య, శ్రీకాళహస్తి వారిచే భక్తిరంజని
ఉదయం:9గం.నుంచి -యు.దుర్గాప్రసాద్, కాకినాడ బృందంచే నృత్యప్రదర్శన
ఉ.9.30గంలకు -నేహా సాయి జాదవ్, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
ఉ.10గం.నుంచి- శ్రీ నటరాజస్వామిడ్యాన్స్ అకాడమీ తిరుపతి సి.పుష్పం బృందంచే నృత్య ప్రదర్శన
ఉ.10.30గం.నుంచి-యస్.లాస్య ప్రియ, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
ఉ.11గం.నుంచి-యస్.పూజ్యశ్రీ, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
ఉ.11.30గం.నుంచి- కుమారి సుప్రియ, కంచి వారిచే నృత్య ప్రదర్శన
మ.12గం.లకు- పి.కుషిత, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
మ.12.30గం.నుంచి-శ్రీ సత్యసాయి సేవా సమితి వారిచే భజన కార్యక్రమం
మ.1 గం.లకు-వెలుగోటి హరిత, వింజమూరు వారిచే నృత్య ప్రదర్శన
మ.1.30గం.లకు-జాగృతి ఆర్ట్స్, శ్రీకాళహస్తి వారిచే నృత్యప్రదర్శన
మ.2 గం.లకు -వేముల లశిత, శ్రీకాళహస్తి వారిచే నృత్యప్రదర్శన
మ.2.30గం.లకు-ఎ.హరిణి, తిరుపతి వారిచే నృత్య ప్రదర్శన
మ.3గం.నుంచి-శ్రీ నటరాజకళాక్షేత్రం, నెల్లూరు, కె.త్రిపుర నిఖిత వారిచే నృత్య ప్రదర్శన
మ.3.30గం.నుంచి-కె.అలేఖ్య, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
సా.4 గం.నుంచి-రాగప్రియ, ఉమరాణి బృందం, చెన్నై వారిచే నృత్య ప్రదర్శన
సా.5గం.నుంచి- డా.అనంతలక్ష్మి, హైదరాబాదు వారిచే ప్రవచనాలు
సా.6గం.నుంచి- కె.మంజు, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
సా.6.30గం. నుంచి చారుశ్రీ వర్ధన-గజలక్ష్మి, బాలయ్య నృత్య ప్రదర్శన
రా.7గం.నుంచి-శ్రీసాయి హేమంత క్రిష్ణ వారిచే నాసికతో ప్యూజన్ కార్యక్రమం
రా.8.30 నుంచి-శంతల ఆర్ట్స్ అకాడమీ, బెంగుళూరు, వి.విజయశ్రీ ఆధ్వర్యంలో నృత్యప్రదర్శన
రా.9గం.నుంచి- వి.వేదశ్రీ, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
రా.9.30గం.నుంచి-బి.కేసవి, తిరుపతి వారిచే బృంద నృత్యం
రా.10.30గం.నుంచి-త్రినేత్ర నాట్యాలయం, శ్రీకాళహస్తి ఎ.పోలయ్య ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన
రా.11.30గం.నుంచి-అభినయ రుద్రనాట్యాలయం,ఫణిల్,ఖమ్మం వారి ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన
రా.12.30గం.నుంచి-శ్రీరామ నాట్యమండలి, సిద్దవరం, వెంకటగిరి యం.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీ నాట్యమండలి శ్రీరామాంజనేయ యుద్ధం నాటకం, రా.1.30 గం.నుంచి- శివసాయి నాట్యమండలి, వెంకటగిరి, యస్.మురగయ్య ఆధ్వర్యంలో సిద్ధయ్య జ్ఞాన మార్గం నాటకం

2.రైతులకు 2.78కోట్లు ఇన్పుట్ సబ్సిడీ చెక్కు పంపిణి

గంగాధర నెల్లూరు మార్చి 6ప్రభాతవార్త: ఇటీవల 2023 డిసెంబరు నెలలో వర్షాభావం మిచాంగ్ తుఫాన్ కరువుల వల్ల నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్‌నొక్కగా నియోజకవర్గం కేంద్రమైన గంగాధర నెల్లూరు మండల పరిషత్ సమావేశపు హాలులో బుధవారం జిల్లా కలెక్టర్ షన్మోహన్,జిల్లాపరిషత్ చైర్మెన్ గోవిందప్ప,శ్రీనివాసులు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు వెంకటరెడ్డి, మండల వ్యవసాయ సలహా సభ్యులు బలరామిరెడ్డిలతో కలసి వర్చువల్ విధానంలో జిల్లా రైతులకు 2,78 కోట్ల రూపాయలు చెక్కును జిల్లా రైతులకు అందించారు.ఈ సందర్భంగా కతెక్టర్ మాట్లడుతూ జిల్లాలో ఖరీఫ్ 2023లో వర్షాభావం పరిస్థితుల వల్ల నష్టపోయిన 3296 మంది రైతులకు 1.184 హెక్టార్లకు గాను రెండు కోట్ల పూపాయలు 2023 డిసెంబరులో సంభవించిన మిచాంగ్ తుఫాన్ కారణంగా 1128 మంది రైతులకు 420 హెక్టార్లు పంట నష్టం జరిగినందుకు 71లక్షలు ఉద్యానవన పంటలు నష్టపోయిన 180 మంది రైతులకు 32 హెక్టార్ల పంట కింద 5.6 లక్షలతో కలిపి మొత్తం మీద 464 మంది రైతులకుగాను 1636 హెక్టార్ల పంట నష్టానికి గాను 2.78 కోట్లు జిల్లా రైతులకు అందించామన్నారు.అలాగే 2019,20 సంవత్సరం నుండి ఇప్పటి వరకు 42,668 మంది రైతులకు పంట నష్టపరిహారం కింద 19.62 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అలాగే వెంకటరెడ్డి మాట్లడుతూ రాష్ట్రంలో ఆర్థిక మాంద్యం వున్నప్పటికి రైతు బాంధవుడైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారాన్ని సకాలంలో అందిస్తున్నారని దీనిని ప్రతి రైతు గుర్తించాలని అలాగే రైతాంగానికి విద్యుత్ సరఫరాలో గాని రైతుభరోసా పంపిణిలో గాని బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలను గాని సక్రమంగా అందిస్తున్న ఘనత వైఎస్ఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులతో పాటు పలువురు జిల్లా,మండల స్థాయి అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

జడ్పీగెస్ట్‌హౌస్ ప్రతిష్టాత్మకంగా అందిస్తాం : డిప్యూటీ సిఇఓ

పుంగనూరు,మార్చి 6 ప్రభాతవార్త : రాష్ట్ర మంత్రి నియోజకవర్గకేంద్రమైన పుంగనూరులో జడ్పీ గెస్ట్‌హౌస్‌ను ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్మిస్తోందని, త్వరలో దీనిని మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభిస్తారని డిప్యూటీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఆయన పట్టణంలో నిర్మాణం పూర్తికావస్తున్న జడ్పీగెస్ట్‌ఎ శాన్‌ను పరిశీలించారు. విశాలమైన ప్రాంతం ఉండడం గెస్ట్‌హౌస్ పరిసరాలను కూడా మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రత్యేక అతిథులు, సందర్శకులకు, వాహనాలకు స్థలాలను కేటాయిస్తున్నామన్నారు. ఎపుడో బ్రిటీష్ పాలనాకాలంలో నిర్మించి ఉండిన గత భవనం ప్రాంతంలోనే మరో రెండువందల ఏళ్ళవరకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని హంగులతో పాటూ అధునాత,సాంకేతిక సదుపాయాలను కూడా ఇందులో కల్పిస్తున్నామని వివరించారు. నిర్మాణాన్ని సమర్థ వంతంగా అందచేస్తున్న కాంట్రాక్టర్ మురగప్పను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మంత్రి పిఏ చంద్రహాస్, ఎంపిపి అక్కిసాని భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరనాథరెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వైయస్ఆర్ కాంగ్రెసు ప్రభుత్వంలో గ్రామాభివృద్ధి : ఆర్‌కె రోజా

నింద్ర,మార్చి 6 ప్రభాతవార్త : వైయస్ఆర్ కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా తెలిపారు.బుధవారం మండలంలోని అగరం సచివాలయ పరిధిలో సచివాలయం,వెల్‌నెస్ కేంద్రాలను రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా ప్రారంభించినారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019వ సంవత్సరం అధికారంలో వచ్చిన తరువాత దేశంలో ఎక్కడ లేని విధంగా గ్రామాలలో సచివాలయం, ఆర్‌బికె భవనాలు,వెల్‌నెస్ భవనాలును నిర్మించి అభివృద్ధి దిశగా రాష్ట్రం నడుస్తున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో యంపిపి దీపాజలంధర్‌రాజు, యంపిడిఓ భవాని,తహశీల్దారు నాగమణి,మండల వైకాపా కన్వీనర్ వేణురాజు,వైకాపా రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్,సచివాలయ వైకాపా కన్వీనర్ బాబురెడ్డి,వైస్‌యంపిపి శుభరామ్,కో ఆప్షన్ మెంబరు అనిల్,సింగల్‌విండో చేర్మన్ మునికృష్ణారెడ్డి, విద్యాశాఖాధికారి వసుమతి,ఎపియం చంద్రకళ,యంపిటిసి విజేష్ నాయకులు దామోధరం, తోయజాక్షిరెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, మేరీజయరామ్, వీరయ్యనాయుడు, దినకర్, నామదేవరెడ్డి, వెంకటేశులు,సెల్వం,తదితరులు పాల్గొన్నారు.

భోళాశంకరుని సన్నిధికి పుష్పాల శోభితం - వెలుగుల దేదీప్యమానం

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)



భోళాశంకరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలంటే భక్తులకు సంబరాలు. శివరాత్రి మొదటి రోజు స్వామి వారి ధ్వజారోహణం జరిగింది. ఈ సందర్భంగా గోపురాల వద్ద శోభాయమానంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు స్వాగతం చెబుతూ చామంతి పూల స్వాగతం ఏర్పాటు చేసారు.సాధారణంగా ఏ ప్రాంతంలోని ఆలయానికి వెళ్ళినా ప్రధానంగా నాలుగు ద్వారాలుంటాయి. కాని శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఒకే ప్రధాన ద్వారం. నాలుగు గోపురాలున్నాయి.ఆలయం సుమారు 13ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఆలయశోభను తిలకించిన పలువురు ఏర్పాట్లను ప్రశంసిస్తున్నారు.బయట పూలతో స్వాగతాలు, లోపల విద్యుత్‌దీపాలతో కనువిందు కల్పించే విధంగా తీర్చిదిద్దిన ఏర్పాట్లను చూసి సంబర పడుతున్నారు. ప్రతి ఏడాది లైటింగ్‌కు లక్షలు రూపాయలు వెచ్చిస్తున్నారు.టిటిడిలా స్వంతంగా లైటింగ్‌ను ఏర్పాటు చేసుకుంటే ఈ వ్యయం తగ్గుతుంది. త్రినేత్ర అతిథిగృహం వద్ద నుంచి ఆలయంలోని ప్రవేశించుటకు ముందు పరిశీలిస్తే వేయి కన్నులు చాలవన్నట్లు దృశ్యం కనబడుతుంది. దీనికి తోడు పుష్పాలతో అలంకరణ ఇంకా ఎంతో అందంగా ఉంది.

బాల్యవివాహాలపై అవగాహన ర్యాలీ

శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త : మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవంరోజున బాల్య వివాహాలను నిర్వహించరాదని డిఎస్పీ ఉమా మహేశ్వర్ కోరారు. పట్టణంలోని రాజగోపురం నుంచి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీని ఆయన పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అట్లు ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. చదువుకునే వయసులో పుస్తెల భారం మోపవద్దని ఆయన అన్నారు. ఈ ర్యాలీలో జిల్లా కమిషనర్లు ఎంఎంరెడ్డి, టి.రమేష్‌బాబు, యూత్ ఛైర్మన్ షేక్‌అజూరుద్దీన్, సహాయ కమిషనర్ సి.పార్వతి, గైడ్ కెప్టన్ పద్మావతి, నిర్మల, సరిత, స్కౌట్ మాస్టర్లు సుబ్రమణ్యం, ధనుష్, లీడర్లు మహేంద్ర, విద్యాసాగర్, చందు, అభిరాం, యాగేష్ తదితరులతో పాటు బాలికోన్నత పాఠశాల, బాబుఅగ్రహారం, సరస్వతీబాయి ఉన్నత పాఠశాల, భాస్కరపేట ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ఏపి గిరిజన సంక్షేమ పాఠశాల , ఆర్సీపి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 350మంది స్కౌట్స్ అండ్‌గైడ్స్ రోవర్లు పాల్గొన్నారు.

రుయా ఆసుపత్రికి మరో ఐదు డిపార్ట్మెంట్ వైద్యులు రాక

తిరుపతి కార్పొరేషన్, మార్చి 6 ప్రభాతవార్త : రుయా ఆసుపత్రికి మరో ఐదు డిపార్ట్మెంట్ వైద్యులు విచ్చేస్తున్నారని సూపరింటెండెంట్ ప్రభు, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం కార్డియోథో రాసిక్, నెఫ్రాలజీ, మెడికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, రెడియో తెరఫీలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 11ఆసుపత్రులను ప్రభుత్వం ఆధునికరించి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా నిర్మించే పనిలో తిరుపతి రుయాకు అదనపు డిపార్ట్మెంట్ వైద్యులు వస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ కళ్యాణి రమ ఆధ్వర్యంలో బుధ, శని వారాలు గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వైద్య సేవలు ఉంటుందని, డాక్టర్ సునీత, డాక్టర్ పావని ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సోమ, గురువారం వైద్య సేవలు ఉంటుందన్నారు. డాక్టర్ రవికుమార్, డాక్టర్ చండీప్రియ, డాక్టర్ అఖిలేష్, రెడియో సేఫ్టీ ఆఫీసర్ విసి సాహిత్య ఆధ్వర్యంలో సోమ, బుధ, శుక్రవారం క్యాన్సర్ వ్యాధికి వైద్య సేవలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓపిలో పాటు ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు సద్వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ ప్రభు కోరారు.

పొదుపు పథకం నా ఆలోచన నుండి వచ్చిందే

మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరి టౌన్, మార్చి 6 ప్రభాతవార్త : నేడు మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతున్న పొదుపు పథకాన్ని రూపొందించింది నేనేనని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి తెలిపారు. వెంకటగిరిలోని నాగేశ్వరి కళ్యాణ మండపంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పవర్ అధ్యక్షురాలు ధనియాలు రాధ ఏర్పాటు చేసిన సమావేశానికి రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అప్పట్లో మంది మహిళ అధికారులైన శ్రీలక్ష్మి ఉదయలక్ష్మి, రామలక్ష్మి కలుసుకొని పొదుపు లక్ష్మణ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే ప్రతిరోజు రూపాయి వంతున కట్టి నెలకి 30 రూపాయలు పొదుపు చేయాలని ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మహిళా పవర్ అధ్యక్షురాలు ధనియాల రాధా, ఏపీపీ శ్వేతా రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తులసి జ్యోతి, జడ్పీ హై స్కూల్ హెచ్ఎం స్వర్ణ లక్ష్మి, వైసిపి రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు దేవికా చౌదరి, కౌన్సిలర్లు కళ్యాణి, వాయిదా, పూజారి లక్ష్మి, సిడిపివో శంషాద్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

గూడూరు, మార్చి 6 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వినాయకుని గుడి వద్ద అక్రమంగా గంజాయినీ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన చోటు చేసుకుంది. బుధవారం గూడూ రు నరసింగరావుపేటలోని ఎస్ఈబి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్ఈబిసిఐ రమేష్ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రానికి చెందిన జయకుమార్, గుణశేఖర్‌లు అనకాపల్లిలో అరుణ్ అనే వ్యక్తి దగ్గర 8 కేజీల గంజాయిని కొనుగోలు చేసి చెన్నైకి తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యంలో గూడూరు ఆర్టిసి సమీపంలోని వినాయకుని గుడి దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతుండగా సాధారణ తనిఖీల్లో భాగంగా అరెస్ట్ చేశామన్నారు. వీరి వద్ద 8 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశామన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎస్ఐ బ్రహ్మనాయుడు, మోసెస్, కిరణ్ సింగ్, రమేష్, ప్రసాద్, కృష్ణయ్య, గౌస్ భాషా, ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయానికి 3 లక్షలు విరాళం

కాణిపాకం, మార్చి 6 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న వివిధ పథకాలకు ఓ భక్తుడు బుధవారం మూడు లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు తిరుపతికి చెందిన ధర్మయ్యగారి రాజారెడ్డి అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు రెండు లక్షల రూపాయలను, శ్రీసిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఈమొతాన్ని దాత కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డికి చెక్ రూపంలో అందజేశారు.దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కాణిపాకంలో భక్తుడి మృతి!

దైవదర్శనానికి వచ్చి గుండెపోటుకు గురైన భక్తుడికి సకాలంలో వైద్యసేవలు అందకపోవడంతో మృతి చెందిన సంఘటన కాణిపాకం ఆలయం వద్ద బుధవారం చోటుచేసుకుంది. వివరాలిలావున్నాయి. విశాఖపట్నంకు చెందిన నాగబాబు(58) అనే వ్యక్తి కుటుంబసమేతంగా కాణిపాకం ఆలయ దర్శనార్థం వచ్చారు. వారు ఉదయం సుమారు 10.30 గంటలకు స్వామివారిని దర్శించుకుని ఆలయం వెలుపలకు వచ్చారు. ఈనేపథ్యంలో లడ్డూ, ప్రసాదం కౌంటర్ వద్దకు రాగానే నాగబాబు గుండెపోటుకు గురయ్యాడు. సకాలంలో స్థానికంగా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో తమ సొంత వాహనంలో సుమారు మూడు కిలోమీటర్లు దూరంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. అప్పటికే ఆలస్యం కావడంతో పూర్తిగా స్పృహ కోల్పోయాడు.దీనితో నాగుబాబును బతికించడానికి పీహెచ్‌సీ వైద్యులు సీపీఆర్ చేసినప్పటికి ఫలితం లేకపోవడంతో మెరుగైన వైద్యం కోసం 108 వాహనం ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. సకాలంలో వైద్య సేవలు అందకపోవడం వల్లన భక్తుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. తమ ఆర్భాటాలు విలాసాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్న ఆలయ అధికారులు దేవస్థానం వద్ద అత్యవసర పరిస్థితుల దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వైద్యశాలను ఏర్పాటు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

మహాశివరాత్రి ఉత్సవాలుప్రారంభం

యర్రావారిపాలెం,మార్చి6ప్రభాతవార్త : మండల పరిధిలోని నెరబైలు గ్రామంలోని తలకోన వెలసిన సిద్దేశ్వరస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలలో బాగంగా రెండవ రోజు ఉదయం మహాగణపతి హోమం,సుబ్రమణ్యస్వామి సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం రద్రహోమం,నవగ్రహ హోమం, మహామృత్యుంజయ హోమాలు నిర్వహించారు. పూర్ణాహుతి వేదపారాయణము,సిద్దేశ్వరీదేవికి సహస్రకుంకుమార్చన అత్యంతవైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. దేవస్థానం చైర్మెన్ భూమిరెడ్డి వేణుగోపాలరెడ్డి, పాలకమండలి సబ్యులు నాగిరెడ్డి, మంజుల, సురేష్, మధుసూదనశెట్టి, జయంత , గంగోజీ, రాజేశ్వరి, గీత ప్రధాన అర్చకులు శివప్రస్న శర్మ, కార్యనిర్వహణాధికారి జయకుమార్‌లు పాల్గొన్నారు.

మూషిక వాహనంపై విహరించిన మొగిలీశ్వరుడు

బంగారుపాళ్యం, మార్చి 6 ప్రభాతవార్త: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి మూషిక వాహనంపై మొగిలీశ్వరుడు విహరించారు. అంతకుముందు మూల విరాట్ స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేక పూజలు చేపట్టారు. వివిధ పుష్పాలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన మూషిక వాహనంపై ఉత్సవ మూర్తులను వుంచి గ్రామ పురవీధుల్లో మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపు చేపట్టారు. ఈ ఉత్సవానికి ఉభయదారులుగా బంగారుపాళ్యంకు చెందిన సరోజిని హైస్కూల్ యాజమాన్యం సరస్వతి సుధాకర్‌నాయుడులు ఉభయదారులుగా వ్యవహరించారు. అలాగే బుధవారం ఆలయం నందు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజారోహన కార్యక్రమం చేపట్టారు. ఈ ఉత్సవానికి ఉభయదారులుగా గోమతి స్పిన్నర్స్ యాజమాన్యం ఆరుముగం వ్యవహరించారు. ఇందులో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంబి విజయకుమార్, ఇఓ మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డగా మీ సంక్షేమం కోసం పాటుపడుతున్నా - మంత్రి రోజా

పుత్తూరురూరల్, మార్చి 6 ప్రభాతవార్త: ఆడ బిడ్డగా ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్నానని మంత్రి రోజా అన్నారు. బుధవారం పుత్తూరులోనిగేటు పుత్తూరులో రూ.43 లక్షల నిధులతో నిర్మించిన జగనన్న సమావేశ మందిరాన్ని ప్రారంభించి, రూ.25 లక్షల నిధులతో నిర్మించే ప్రహరీగోడకు, తుడా పార్కుకు ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సామాజిక పరమైన అవసరాలను ప్రజలకు అ